క్లుప్తంగా

నేటి నుంచి ప్రతిష్ఠాపనోత్సవాలు

అడ్డాకుల: మండలంలోని చిన్నమునుగల్‌ఛేడ్ గ్రామంలో పోచమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను బుధవారం నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. బుధ, గురువారాల్లో ఆలయం వద్ద పూజలు నిర్వహించి శుక్రవారం విగ్రహ ప్రతిష్ఠ చేయనున్నట్లు పేర్కొన్నారు. షాద్‌నగర్‌కు చెందిన శ్రీవాణి సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో అఖండ భజన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు వివరించారు.

రాజీయే రాజ మార్గం

రాజాపూర్: లోక్‌అదాలత్‌లో కేసును రాజీచేసుకుని ఇరువురూ గెలవాలని రాజాపూర్ ఎస్‌ఐ వెంకట్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1 నుంచి 9 వరకు డ్రంకెన్ డ్రైవ్ తదితర కేసులు కోర్టులో పెండింగ్‌లో ఉంటే వాటిని రాజీ చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. లోక్‌అదాలత్‌లో ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. రాజీయే రాజ మార్గమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఎత్తిపోతల పనులు పరిశీలన

బాలానగర్: జడ్చర్ల సమీపంలో జరుగుతున్న పాలమూర్–రంగారెడ్డి ప్రాజెక్టును బుధవారం బాలానగర్ జెడ్పీటీసీ కల్యాణి తదితరులు సందర్శించారు. ప్రాజెక్టు పనుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఉదండాపూర్ డ్యాం నిర్మాణం పూర్తి అయితే పాలమూర్ జిల్లా సస్యశ్యామలం అవుతుందని వివరించారు. తెలంగాణ ఏర్పాటు అనంతరం ముఖ్యమంత్రి ముందుచూపుతో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టారని వాటి ఫలితం భవిష్యత్తులో స్పష్టంగా కనిపించనుందని వివరించారు.

హామీలు నెరవేర్చడంలో విఫలం

చిన్నచింతకుంట: బీఆర్‌ఎస్ ప్రభుత్వం హామీలను నెరవేర్చడంలో విఫలమైందని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ టి. జనార్దన్ ఆరోపించారు. వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తహసిల్దార్ సి. కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. అనంతరం బంద్రపల్లిలో పలువురు టీడీపీలో చేరారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

నేడు ఉల్లి పాయల బహిరంగ వేలం

దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రంలోని మార్కెట్ యార్డులో బుధవారం ఉల్లిపాయల బహిరంగ వేలం జరగనుంది. స్థానిక, ఇతర ప్రాంతాలకు చెందిన వ్యాపారులు వేలంలో పాల్గొంటారు. వివిధ గ్రామాల నుంచి రైతులు తెచ్చిన ఉల్లికి ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తారు. కాగా గతవారం గరిష్ఠంగా రూ. 2300 వరకు ధర పలికింది. ఈ వారం వేలం తరువాత ధరలు ఏ విధంగా ఉంటాయో తెలియనుంది.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: విద్యార్థులకు క్రీడలతో మానసిక ఉల్లాసం వస్తుందని రిజిస్ట్రార్ గిరిజ పేర్కొన్నారు. ఈమేరకు పీయూలో స్పోర్ట్స్ కాంప్లెక్సులో నిర్వహించిన జాతీయ క్రీడాదినోత్సవం కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. క్రీడలు ఆడడం వల్ల విద్యార్థులు శారీరకంగా ఎదుగుతారన్నారు. చదువుల్లో బాగా రాణిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చంద్రకిరణ్, ఎంఈడీ ప్రిన్సిపాల్ బషీర్‌అహ్మద్, అధ్యాపకులు కృష్ణయ్య, పీడీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌కు సన్మానం



జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సబ్ రిజిస్ట్రార్ శ్రీనివాస్‌ను రియల్ ఎస్టేట్ అసోసియేషన్ నాయకులు సన్మానించారు. మంగళవారం సంబంధిత కార్యాలయంలో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు చందుయాదవ్ రియల్ ఎస్టేట్ రంగాన్ని నమ్ముకుని 523 మంది జీవిస్తున్నారని తెలిపారు. ఉపాధ్యక్షుడు వెంకటేశ్, చారీ, స్టీరింగ్ కమిటీసభ్యులు హైదర్, వెంకటేశ్‌గౌడ్, రామస్వామి, బాల్‌రాజు, శ్రీనివాస్‌గౌడ్, దుర్గాచారీ పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సన్మానం..

జడ్చర్ల టౌన్: సీఆర్‌పీఎఫ్ కానిస్టేబుల్‌గా ఎంపికైన గోద ప్రవీణ్‌కుమార్‌ను మంగళవారం శ్రీకృష్ణయాదవ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. నాయకులు శేఖర్‌యాదవ్, గోపాల్, వెంకటయ్య, రమేష్, శివ ఉన్నారు.

బీజేపీ నాయకుల అరెస్ట్

జడ్చర్ల టౌన్: దళిత బంధు అర్హులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రాష్ట్ర బీజేపీ ఎస్సీమోర్చా పిలుపు మేరకు జడ్చర్లలో ఎమ్మెల్యే ఇంటి ముట్టడికి నాయకులు యత్నించారు. ఈ మేరకు వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. మోర్చా జిల్లా అధ్యక్షుడు కొంగళి శ్రీకాంత్ నాయకులు జగదీశ్, జీవన్, రాజు, యాదయ్య, సామల నాగరాజు, రమేష్ ఉన్నారు.



పుట్టపల్లిలో..



రాజోళిలో..

బంగారుమైసమ్మ బోనాలు

జడ్చర్ల టౌన్: మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బంగారుమైసమ్మ బోనాలు మంగళవారం సాయంత్రం వైభవంగా జరిగాయి. ప్రధాన రోడ్డు నుంచి ఆలయం వరకు పోతురాజుల విన్యాసాలు, శివసత్తుల నృత్యాలు మేళతాళాలతో భారీ ఊరేగింపు నిర్వహించారు. వారికి తోడుగా మహిళలు బోనాలతో ఊరేగింపులో పాల్గొన్నారు. అంతకుముందు ఆలయంలో అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమార్చన, అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. వార్డు కౌన్సిలర్ రఘురాంగౌడ్, నాయకులు ఇమ్మడి యాదయ్యల తదితరులు పాల్గొన్నారు.



పొన్నకల్‌లో బోనాలను ఊరేగిస్తున్న మహిళలు

భూత్పూర్: మున్సిపాలిటీతో పాటు మండలంలోని కప్పెట, పోతులమడుగులో మంగళవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. పట్టణంలో చైర్మన్ బస్వరాజ్ గౌడ్, కప్పెటలో సర్పంచ్ వేణుగోపాల్, పోతులమడుగులో సర్పంచ్ కమలమ్మ ఆధ్వర్యంలో వేడుకలు వైభవంగా జరిగాయి. మత్స్య సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, వైస్ ఎంపీపీ నరేష్ గౌడ్, ముడా డైరెక్టర్ సాయిలు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అడ్డాకుల: అడ్డాకుల మండలంలోని పొన్నకల్, మూసాపేట మండలం వేముల గ్రామాల్లో మంగళవారం బోనాల పండుగ ఘనంగా నిర్వహించారు. మహిళలు మట్టి కుండలతో తయారు చేసిన బోనాలను ఎత్తుకుని ఆయా గ్రామాల్లోని వీధుల్లో ఊరేగింపు చేపట్టారు.

బోనమెత్తిన పల్లెలు

రాజాపూర్: మండల కేంద్రంతో పాటు రాయపల్లి, ముదిరెడ్డిపల్లి, నందిగామ, చెన్నవెల్లి తదితర గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో తోరణాలు ఏర్పాటు చేశారు. బోనాలను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఆలయాల వద్దకు వెళ్లి అమ్మవారికి సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

దేవరకద్ర రూరల్: కొకుంట్ల మండల కేంద్రంలోని కొకుంట్ల, పుట్టపల్లి, రాజోళి ఇస్రంపల్లి, ముచ్చింతల వివిధ గ్రామాల్లో మంగళవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.



వేడుకల్లో పాల్గొన్న భక్తులు



వేములలో..

డిక్లరేషన్ల పేరిట రాజకీయం



పోతన్‌పల్లిలో ప్రసంగిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

మహబూబ్‌నగర్ రూరల్: కాంగ్రెస్ దళిత, బీసీ, రైతు డిక్లరేషన్ల పేరిట రాజకీయాలు చేస్తోందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. వాటి మాటేమిటో గానీ ఇప్పటికే తెలంగాణలో అమలవుతున్న పథకాలు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు లేవో చెప్పాలన్నారు. మంగళవారం మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన చేపట్టారు. పోతన్‌పల్లిలో రూ. 71.04 లక్షలు, మాచన్‌పల్లిలో రూ. 10 కోట్లు, రామచంద్రాపూర్‌లో రూ. 50 లక్షల విలువైన వివిధ అభివృద్ధి పనులను మంత్రి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడారు. సమైక్య రాష్ట్రంలో రైతులు మెరుగైన కరెంట్ కావాలని అడిగితే కాల్పులు జరిపారని, తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ మాత్రం అడగకపోయినా 24 గంటలు అందిస్తున్నారని వివరించారు. మన్యంకొండ దేవాలయాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. వివిధ పరిశ్రమలతో యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పాలమూరు– రంగారెడ్డి ఎత్తిపోతలతో జిల్లా సస్యశ్యామలం అవుతుందన్నారు. ఒక్క రామచంద్రాపూర్ గ్రామాభివృద్ధికే గడిచిన తొమ్మిదేళ్లలో రూ. 26.3 కోట్లను ఖర్చు చేసినట్లు ఈ సందర్భంగా మంత్రి వివరించారు. అదేవిధంగా మాచన్‌పల్లిలో రూ. 1.61 కోట్లతో నిర్మించిన 32 డబుల్ బెడ్‌రూం ఇళ్ల సముదాయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్‌గౌడ్, ఎంపీపీ సుధాశ్రీ, వైస్ ఎంపీపీ కె.అనిత, రైతుబంధు డైరెక్టర్ మల్లు నర్సింహారెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ రాజేశ్వర్‌రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షుడు మల్లు దేవేందర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు అల్లావోద్దీన్, సర్పంచ్‌లు మల్లిఖార్జున్‌రెడ్డి, సత్యమ్మ, కుర్వ రాణెమ్మ తదితరులు పాల్గొన్నారు.

పోతన్‌పల్లిలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సమక్షంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు అధికార బీఆర్‌ఎస్‌లో చేరారు. వారిలో బీజేపీ మండల ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కోరమోని నరేష్, మండల ఉపాధ్యక్షుడు గంగాపురి, కార్యదర్శి చాకలి కృష్ణయ్య, నాయకులతో పాటు 150 మంది కార్యకర్తలు ఉన్నారు. అదేవిధంగా కాంగ్రెస్‌కు చెందిన నాయకులు దామోదర్, రాములు, బి.కేశవులు తదితరులతో పాటు 50 మంది కార్యకర్తలు ఉన్నారు.

2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ?

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్) : ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిందని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మరి ఆ ఉద్యోగాలు ఎక్కడికి పోయాయని ప్రశ్నించారు. మంగళవారం ఫాం హౌస్‌లో నిర్వహించిన కార్యక్రమంలో భజరంగ్‌దళ్ పట్టణ అధ్యక్షుడు సంపత్, గోరక్షక్ పట్టణ అధ్యక్షుడు చందులతోపాటు 50 మంది వరకు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా మాట్లాడారు. అదేవిధంగా వచ్చే నెల 2న నిర్వహించే మెగా జాబ్ మేళాను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం హన్వాడ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కనకయ్య, రాములు, శివన్న, మల్లప్ప, యాదయ్య లతో సహా 100 మంది నాయకులు , మై ఇండియా యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్, హన్వాడ మండలానికి చెందిన నాయకులు పాల్గొన్నారు.

తెలుగు భాష మధురమైనది



గండేడ్‌లో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కొండల్‌రావు

గండేడ్: దేశ భాషలన్నింటిలో కెల్లా తెలుగు మధురమైనదని మాడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కొండల్‌రావు పేర్కొన్నారు. వెన్నాచేడ్ మాడల్ స్కూల్‌లో మంగళవారం తెలుగుభాషా, క్రీడా దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు విజయలక్ష్మి, రఘువర్ధన్, శీనయ్య, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

హన్వాడ: మండలకేంద్రంలోని ఎవరెస్ట్ టాలెంట్ స్కూల్‌లో తెలుగుభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం మహేష్, బాల్‌రాజు, లావణ్య, అనిత, ప్రియాంక, షాహెదా బేగం, నవీన, లలిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జడ్చర్ల టౌన్: మండలంలోని నాగసాల సమీపంలో ఉన్న స్వామినారాయణ గురుకుల్ అంతర్జాతీయ పాఠశాలలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలుగు హెచ్‌ఓడీ సాకేత్ ప్రవీణ్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు చేపట్టారు. 44వనెంబరు జాతీయ రహదారిపై ఉన్న మిడ్‌లాండ్ పాఠశాలలోనూ వేడుకలు నిర్వహించారు.



హన్వాడలో..

సెల్‌ఫోన్ల అందజేత

అడ్డాకుల: నూతన సాంకేతిక పరిజ్ఞానం ద్వారా రెండు సెల్‌ఫోన్లను రికవరీ చేసినట్లు మూసాపేట ఎస్‌ఐ కె.శ్రీనివాసులు తెలిపారు. జానంపేటకి చెందిన నరేష్, నిజాలాపూర్‌కి చింతకాయల రాజు ఇటీవల వేర్వేరు ఘటనల్లో ఫోన్లు పోగొట్టుకున్నారని అన్నారు. బాధితులు ఫిర్యాదు చేయగా రికవరీ చేశామని మంగళవారం అందజేశామని వివరించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

నవాబుపేట: అనారోగ్యంతో మృతి చెందిన బీఆర్‌ఎస్ నాయకుల కుటుంబాలను ఎంపీ శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. మంగళవారం రేకులచౌడాపూర్‌కి చెందిన సింగిల్ విండో మాజీ డైరెక్టర్ వచ్యానాయక్(74) కుటుంబాన్ని, కొల్లూర్ గ్రామానికి బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు సంజీవరెడ్డి తల్లి యశోద(94) మరణించటంతో వారి కుటుంబాన్ని స్థానిక నాయకులతో పాటు కలిశారు. జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు తదితరులు ఉన్నారు.

ఆర్థికసాయం

మహమ్మదాబాద్: షేక్‌పల్లికి చెందిన బెస్త దేవమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి కార్యకర్తల ద్వారా రూ. 5వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. ఎంపీటీసీ వెంకట్రాములు, నాగయ్య, ఉన్నారు.

యాప్ వినియోగించుకోండి

అడ్డాకుల: నిరుద్యోగ యువతీ, యువకులు 'ఆలన్న యువ ఉద్యోగ' యాప్‌ను వినియోగించుకుని పోటీ పరీక్షలకు సిద్ధం కావాలని బీఆర్‌ఎస్ మండల యువత నాయకులు సూచించారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రచారం చేపట్టారు. కరపత్రాలను పంపిణీ చేశారు. చంద్రమోహన్‌రెడ్డి, బాలరాజు, మహేష్‌యాదవ్, రమేష్, వెంకటేష్‌యాదవ్, దానేలు, రాజునాయక్, శ్రీను, యాకూబ్ తదితరులు ఉన్నారు.

ప్రారంభమైన శిక్షణ

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని మాడల్ బేసిక్ పాఠశాలలో ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ఉన్నత కార్యక్రమంలో ఏఎంఓ శ్రీనివాస్ పాల్గొన్నారు. ఉపాధ్యాయులు తప్పకుండా పాల్గొనాలని పేర్కొన్నారు. గిరిజారమణ, బలరాంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భవిత కేంద్రం ప్రారంభం

గండేడ్: గ్రామాల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల అభివృద్ధికి కృషి చేయాలని సీఎంఓ బాలుయాదవ్ పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లోని పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు గల పిల్లలు ఉంటారని వారిని గుర్తించి తగిన విధంగా విద్యాబోధన చేయాలని వివరించారు. అవసరమైన వారికి ఫిజియోథెరఫీ చేయించాలన్నారు. ప్రతి శనివారం ఇళ్లకు వెళ్లి బోధించాలని వివరించారు. జీసీడీఓ పల్లవి, ఎంఈఓ వెంకటయ్య, హెచ్‌ఎం తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలపై అవగాహన అవసరం

మహబూబ్‌నగర్ క్రైం: విద్యార్థులు, యువకులు ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ట్రాఫిక్ సీఐ శ్రీనివాసులు అన్నారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలపై పూర్తిగా అవగాహన పెంచుకోవాలని సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వోకేషనల్ జూనియర్ కళాశాలలో మంగళవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గించారు. కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్, ఎస్‌ఐ శంషోద్దీన్, రమేష్ పాల్గొన్నారు.

కళాశాలను సందర్శించిన డీఐఈఓ

మిడ్జిల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంగళవారం జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటేశ్వర్లు సందర్శించారు. విద్యాబోధనను పరిశీలించారు. హాజరుశాతం పెంచాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయనను ప్రిన్సిపాల్ వెంకటయ్య సన్మానించారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

నవాబుపేట: ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని అడిషనల్ కలెక్టర్ మధుసూదన్‌రావు సూచించారు. మంగళవారం ఆయన తహసీల్దార్ కార్యాలయంలో జాబితాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఓటర్ల జాబితాలో మరణించిన వారి పేర్లు తిరిగి వచ్చి ఉంటే తొలగించాలని ఆయన పేర్కొన్నారు. సూచించారు. అలాగే కొత్త ఓటర్ల వివరాలు తదితర నమోదులో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలన్నారు. వచ్చే నెలలో మరో రెండు రోజులు స్పెషల్ క్యాంప్ ఉంటుందని వివరించారు. తహసీల్దార్ మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.



జాబితాను పరిశీలిస్తున్న అడిషన్ కలెక్టర్

పోలింగ్ కేంద్రాల పరిశీలన..

గండేడ్: మండలంలోని పలు పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ నాగలక్ష్మి పరిశీలించారు. మంగళవారం రంగారెడ్డిపల్లి, లింగాయపల్లి, జక్లపల్లి, జిన్నారం తదితర గ్రామాల్లో ఆమె పర్యటించారు. ఓటింగ్ సమయంలో కావాల్సిన వసతులపై అడిగి తెలుసుకున్నారు.

మహబూబ్ అలీఖాన్ వర్ధంతి



ప్రార్థనలు చేస్తున్న ముస్లిం ప్రముఖులు

స్టేషన్ మహబూబ్‌నగర్: ఆరో నిజాం నవాబ్ మీర్ మహబూబ్ అలీఖాన్ బహదూర్ 112వ వర్ధంతి మంగళవారం హైదరాబాద్‌లోని ఆయన సమాధి వద్ద నిర్వహించారు. మహబూబ్‌నగర్‌కు చెందిన మీర్ మహబూబ్ అలీఖాన్ బహదూర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం.ఎ.రహీం ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. ఏడో నిజాం మనుమడు నవాబ్‌మీర్ నజఫ్‌అలీఖాన్‌తోపాటు పలువురు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎం.ఎ.రహీంను టోపీతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా కేంద్రానికి చెందిన ముస్లిం ప్రముఖులు హనీఫ్ అహ్మద్, సమద్‌ఖాన్, ఎండి. ఎక్బాల్, రహెమాన్ రీగల్, సాజిదా సికందర్, అబ్దుల్ రహెమాన్, నిజాముద్దీన్, ఫరీద్, జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థుల ప్రతిభ

మహబూబ్‌నగర్ క్రీడలు: జడ్చర్లలో ఇటీవల జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో జిల్లాకేంద్రం అప్పన్నపల్లి మున్సిపల్ వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు జీకే మాస్టర్ షోటోకాన్ సీనియర్ కరాటే మాస్టర్ నవీన్‌కుమార్ తెలిపారు. విద్యార్థులను మంగళవారం పాఠశాల హెచ్‌ఎం ఫౌజియా భాను అభినందించారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న హెచ్‌ఎం

కరాటే విద్యార్థులను అభినందించిన మంత్రి..

మహబూబ్‌నగర్ క్రీడలు: హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన ఆర్‌కే స్పోర్ట్స్ కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులను మంగళవారం జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అభినందించారు. ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో పలువురు బంగారు పతకాలు సాధించినట్లు మాస్టర్ కె.రవికుమార్ తెలిపారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడి



ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించిన ఆశావర్కర్లు

జడ్చర్ల: ఆశావర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈసందర్భంగా దీప్లానాయక్ మాట్లాడుతూ ఆశావర్కర్ల గౌరవ వేతనాన్ని రూ. 18వేలకు పెంచాలని, పెండింగ్ బకాయిలను చెల్లించాలని కోరారు. ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుగుణ, సావిత్రి, అమృత, శివలీల, జయలక్ష్మి పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాలు

చిన్నచింతకుంట: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి అన్నారు. దళిత, గిరిజనుల అభివృద్ధికోసం చేవెళ్ల ప్రజాగర్జన సభలో ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే ప్రకటించిన ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌పై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం మండల కేంద్రంలో అంబేడ్కర్, ఖర్గే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్నారు. మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కోయిల్‌కొండ: మండలంలోని ఆయా గ్రామాలలో ఉన్న కార్యకర్తలే పార్టీకి బలమని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జి.రవీందర్ అన్నారు. మంగళవారం వివిధ గ్రామాల కమిటీలను ఎన్నుకున్నారు. నియెజకవర్గంలో పార్టీని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని సూచించారు. నాయకులు సుధాకర్‌రెడ్డి, రవినాయక్ పాల్గొన్నారు.

అభయ హస్తంతో అభివృద్ధి

జడ్చర్ల: కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అంబేడ్కర్ అభయ హస్తం ప్రకటించడం అభినందనీయమని, దీంతో ఆ వర్గాలు మరింతగా అభివృద్ధి చెందుతాయని మండల నాయకులు తెలిపారు. మంగళవారం స్థానిక అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు యాదయ్య, ఎస్టీ సెల్‌నాయకులు గాంగ్యనాయక్, గోపాల్ నాయక్, మినాజ్, తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మహమ్మదాబాద్: విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏటీడీఓ యాదమ్మ తెలిపారు. మంగళవారం మహమ్మదాబాద్‌లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. బోధన తీరును స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం సౌకర్యాలు, వంటగదుల్లో పరిశుభ్రత, మెనూ తదితరాలను పరిశీలించారు. పలు సూచనలు చేశారు. సిబ్బంది ఉన్నారు.



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఏటీడీఓ యాదమ్మ

వందశాతం ఉత్తీర్ణత సాధించాలి..

మహమ్మదాబాద్: పదో తరగతి వార్షిక పరీక్షల్లో 100శాతం ఉత్తీర్ణతను సాధించేందుకు ప్రయత్నం చేయాలని జీసీడీఓ పల్లవి సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీని సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలని, మెనూప్రకారం భోజనం అందించాలని సూచించారు. కాగా పరిమితికి మించి విద్యార్థులు ఉన్నందున కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. సీఎంఓ బాలుయాదవ్, ఎంఈఓ వెంకటయ్య, ఎస్ఓ లక్ష్మీబాయి ఉన్నారు.